ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152
షణ్ముఖ SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

PL.NO.IR/RNP/SV/26/2026
సంపుటి : 03 సంచిక : 187 బుధవారం 15 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం
పాతకాలపు బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలకు సీఎం ఆదేశం
ఫిర్యాదుల స్వీకరణకు క్రౌడ్ సోర్సింగ్ విధానాన్ని అమలు చేయాలి
21 ప్రముఖ దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలని సూచన
ఫైళ్ల క్లియరెన్స్ పేరుతో అభివృద్ధి పనులను ఆలస్యం చేయవద్దు
22ఏ భూ వివాదాలను పరిష్కరించి అవకాశాలు సృష్టించాలని దిశానిర్దేశం

# పనికిరాని నిబంధనలు రద్దు చేయండి!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

ప్రభుత్వ పాలనలో వేగం పెంచేందుకు, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫైళ్ల క్లియరెన్స్ పేరుతో అభివృద్ధి ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన ఆయన, అవసరం లేని, పాతబడిపోయిన 'బిజినెస్ రూల్స్'ను సంస్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్సు (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. ఉన్నతాధికారులు సరైన నాయకత్వంతో పనిచేస్తేనే ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు చేరతాయని స్పష్టం చేశారు. టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలనలో పారదర్శకత తీసుకురావాలని సూచించారు. 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+ూణూ) 20 శాతం వృద్ధి సాధించిందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు కల్పించాలన్నారు.

**దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా మార్చాలి :** దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఈ ఆలయాల పరిసరాల్లో ఆర్థిక, పర్యాటక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. మిగతా 2లో

## మళ్లీ 60 రోజుల యుద్ధమా..? అమెరికా కాంగ్రెస్‌కు నోటిఫై చేసిన ట్రంప్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 14)

పశ్చిమాసియా మరోసారి దద్దరిల్లుతోంది. ఇరాన్ లక్ష్యంగా అమెరికా మరో 60 రోజులు దాడులు చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ దేశంపై అమెరికా బలగాలు మళ్లీ యుద్ధాన్ని ప్రారంభించాయని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా పార్లమెంట్ (కాంగ్రెస్)కు తెలియజేశారు. ఈ మేరకు వార్ పవర్స్ నోటీసు ఇచ్చారు. జులై 7న యుద్ధం ప్రారంభ తేదీగా అందులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. "అమెరికా ప్రజలను, జాతీయ భద్రత, విదేశాంగ విధాన ప్రయోజనాలను పరిరక్షించడం నా బాధ్యత. దానికి అనుగుణంగానే సైనిక చర్యకు ఆదేశించాను" అని ట్రంప్ ఆ నోటీసులో పేర్కొన్నారు. మిగతా 2లో

## అప్పట్లో మత్స్యకారులు చనిపోతే.. కనీసం పరామర్శించారా?

మరణ ధ్రువీకరణ పత్రాలూ ఇవ్వకుండా వేధించిన విషయం మర్చిపోయారా?
విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం జరిగినప్పుడు మత్స్యకారులు గుర్తుకురాలేదా?
జగన్‌పై మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

"మీ ప్రభుత్వ హయాంలో వివిధ సందర్భాల్లో సముద్రంలో గల్లంతై 63 మంది మత్స్యకారులు చనిపోతే కనీసం బాధిత కుటుంబాల్ని పరామర్శించారా?" అని వైకాపా అధినేత జగన్‌ను ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. ఆ ఐదేళ్లూ వారి కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయాలు, వైకాపా ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా కనీసం మిగతా 2లో

## క్షేత్రస్థాయికి వెళ్తేనే సంతృప్తి.. వాస్తవాలు తెలుస్తాయి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

ప్రజా సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల అధిపతులు, కార్యదర్శులతో సీఎం సమావేశమయ్యారు. వివిధ సమస్యల పరిష్కారంపై ఆయన దిశానిర్దేశం చేశారు. "ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న శెట్టిపల్లి, వట్టిచెరుకూరు భూ సమస్యలను పరిష్కరించాం. శెట్టిపల్లిలో 60-70 ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం చూపాం. ప్రాపర్టీని అన్‌లాక్ చేస్తే ప్రభుత్వానికి 90 ఎకరాల భూమి వచ్చింది. వట్టిచెరుకూరులో ఎప్పుడో కట్టుకున్న ఇళ్లకు పట్టాలిచ్చాం. కొన్ని విభాగాల్లో స్థిరంగా, మిగతా 2లో

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?: వైసీపీకి సోమిరెడ్డి సవాల్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ఇప్పుడు కొత్త డ్రామాకు తెరలేపిందని, ఐదేళ్ల పాలనలో వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు సమీక్షల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులపై తాము చేసిన ఖర్చు, వైసీపీ హయాంలో జరిగిన నిర్లక్ష్యంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే రావాలని ఆయన సవాల్ విసి రారు. ఈరోజు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు.

**రాయలసీమ లిఫ్ట్‌పై ఇప్పుడు డ్రామాలు**

2020లోనే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్) పనులపై స్టే ఇచ్చిందని సోమిరెడ్డి గుర్తు చేశారు. "అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అల్లుడు, 2లో

## ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం.. నెలవారీ నివేదికలతో పర్యవేక్షణ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

ఆంధ్రప్రదేశ్ పాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నామని, డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్) ఆధారంగా ప్రభుత్వ పాలనను ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన ప్రకటించారు. అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, 2లో

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారు



మత్స్యకార మృతుల కుటుంబాలను పరామర్శించిన జగన్
మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

మత్స్యకారులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ నెల 4న జరిగిన పడవ ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. విశాఖపట్నం సమీపంలోని జబ్బర్ తోటలో బాధిత మత్స్యకార కుటుంబాలను, ప్రమాదం నుంచి బయటపడిన చిన్నాను జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. తీరానికి 10 మైళ్ల దూరంలోనే ఘటన జరిగినా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆరుగురు మత్స్యకారులు జలసమాధి అయ్యారని దుయ్యబట్టారు. ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదన్నారు. 5వ తేదీన చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడటంతో అతను బ్రతికి బయటపడ్డాడని తెలిపారు. ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారని, ఆ నివేదిక కూడా తప్పులతడకగా ఉందన్నారు. ప్రభుత్వానికి మానవత్వం లేదని, ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి 2లో

## సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు
కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స
ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత
కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా 2లో

## జగన్ శవ రాజకీయాలు మానాలి

జగన్ విశాఖ పర్యటనపై పల్లా విమర్శలు
వైసీపీ హయాంలో మత్స్యకారులకు జగన్ ఎలాంటి న్యాయం చేయలేదని విమర్శ
రాజకీయ లాభం కోసమే జగన్ విశాఖకు వస్తున్నారని మండిపాటు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)

వైసీపీ అధినేత జగన్ విశాఖ పర్యటనపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. ఇప్పటికైనా జగన్ శవ రాజకీయాలు మానుకోవాలని హితవు చెప్పారు. విశాఖకు ఎందుకు వస్తున్నారో ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులకు ఎలాంటి న్యాయం చేయ లేదని విమర్శించారు. వారికి చట్టప్రకారం చెల్లించాల్సిన బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. మత్స్యకార నిధులను డైవర్ట్ చేశారని ఆరోపించారు.అసలు, మత్స్యకారులకు జగన్ ఏం చేశారో సమాధానం చెప్పాలని పల్లా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడి ప్రమాద ఘటన గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జగన్ రాజకీయ లాభం కోసమే విశాఖకు వస్తున్నారని ఆరోపించారు.

## జగన్ హయాంలో 275 మంది మత్స్యకారులు మృతి చెందారు

గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని ఎద్దేవా
మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 14)



మత్స్యకారులను పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. వైసీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాల వల్ల 275 మంది మృతి చెందారని తెలిపారు. అయితే, వారిని జగనే చంపేశారని అవివేకంగా తాము మాట్లాడ బోమన్నారు. నాడు మృతి చెందిన 275 మంది కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. సీదిరి అప్పలరాజు కుమారుడు ఓ వ్యక్తిని తన వాహనంతో ఢీకొట్టి చంపినా వైద్యం చేయించకపోవడం దారుణమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుందని, ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేసి మత్స్యకారుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జగన్ చేసే చౌకబారు వ్యాఖ్యలను ప్రజలు నమ్మరని అన్నారు.

## మొదటిపేజీ తరువాయి

# పనికిరాని నిబంధనలు రద్దు చేయండి!

అదేవిధంగా, ఆర్టీసీ బస్సులు సరైన సమయానికి నడిచేలా చూడాలని, బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ సేవల ప్రమాణాలను పెంచాలని, రాష్ట్రంలో యూరియా కొరత రాకుండా రైతులకు భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి క్రౌడ్ సోర్సింగ్**

ప్రభుత్వానికి వచ్చే అన్ని ఫిర్యాదుల స్వీకరణకు 'క్రౌడ్ సోర్సింగ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అర్జీని మానవీయ కోణంలో పరిశీలించి, వేగంగా పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ జాబితాలో చేర్చారని, ఇలాంటి వివాదాలను పరిష్కరించడం ద్వారా ఎన్నో అవకాశాలను సృష్టించవచ్చని తెలిపారు. శెట్టిపల్లి భూ వివాదం పరిష్కారంతో ప్రభుత్వానికి రూ.900 కోట్ల విలువైన భూమి రావడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర వర్చువల్‌గా పాల్గొనగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష అనంతరం, ఆర్టీజీఎస్ రూపొందించిన 'గవర్నెన్స్ డట్ నెవర్ స్లీప్స్' మాసపత్రికను సీఎం ఆవిష్కరించారు.

## మళ్లీ 60 రోజుల యుద్ధమా..? అమెరికా కాంగ్రెస్‌కు నోటీపై చేసిన ట్రంప్

**60 రోజుల డెడ్‌లైన్ ఏంటి..?**

అమెరికా నిబంధనల ప్రకారం.. యుద్ధాన్ని ప్రకటించే అధికారం కేవలం అగ్రరాజ్య పార్లమెంట్ (కాంగ్రెస్)కు మాత్రమే ఉంది. అధ్యక్షుడికి లేదు. అందుకే... అమెరికా అధ్యక్షులు ఏ దేశంపై పోరుకు వెళ్లినా తాము సైనిక చర్య చేపట్టాం అని చెప్తుంటారు. అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం పొందకుండా సైన్యాన్ని అలా వాడటానికి వారికున్న గరిష్ఠ గడువు 60 రోజులే. మామూలుగా శత్రు భూభాగంలోకి తమ సైనిక దళాలను పంపిన 48 గంటల్లోగా కాంగ్రెస్‌కు ఆ విషయాన్ని అధ్యక్షుడు తెలపాలి. 60 రోజుల్లోగా కాంగ్రెస్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. లేదంటే ఆలోగా సైనిక చర్య ఆగిపోవాలి. యుద్ధాన్ని విరమించి సైనికులను సురక్షితంగా తెచ్చేందుకని చెప్పి మరో 30 రోజుల గడువు తీసుకోవచ్చు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించాయి. అప్పుడు 60 రోజుల డెడ్‌లైన్ మే ఒకటితో ముగిసింది. పలు దేశాల మధ్యవర్తిత్వంతో అమెరికా, ఇరాన్ అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. దాంతో తొలిదఫాలో ప్రారంభించిన సైనిక చర్య అక్కడితో ఆగిపోయిందని ట్రంప్ ప్రభుత్వం చెప్పింది. తాజా ఘర్షణలతో కొత్తగా మళ్లీ సైనిక చర్యను ప్రారంభించేందుకు అవకాశం ఉందని సమర్థించుకుంటోంది. కానీ రాజ్యాంగ నిపుణులు ఈ వాదనను ఖండిస్తున్నారు. అనధికారిక, శాశ్వత యుద్ధాన్ని కొనసాగించేందుకు ఈ తాత్కాలిక దౌత్య విరామాలను ఒక ఎత్తుగడగా ఉపయోగించుకుంటున్నారని విమర్శిస్తున్నారు.

## ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం.. నెలవారీ నివేదికలతో పర్యవేక్షణ

కార్యదర్శులు, హెచ్‌వోడీలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు.

ఈ సరికొత్త విధానం ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ (కేపీఐ) బెస్ట్ గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తామని పయ్యావుల వివరించారు. దీనివల్ల రాష్ట్రంలోని వివిధ రంగాల్లో నమోదయ్యే వృద్ధి రేటును, ప్రగతిని ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో గమనించేందుకు వీలుంటుందని చెప్పారు. ఈ విధానం వల్ల ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి, మనల్ని మనం సరిదిద్దుకుని ముందుకు సాగేందుకు ఆస్కారం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సాకారం చేసుకునేందుకు ఈ నెలవారీ ఆర్థిక నివేదికలు ఎంతగానో ఉపకరిస్తాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఈ ప్రయత్నం దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు.

## రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?: వైసీపీకి సోమిరెడ్డి సవాల్

మంత్రి హరీశ్ రావు తామే 18 లేఖలు రాసి, కేసులు వేసి ఆర్‌ఎల్ఐఎస్ పనులను ఆపించామని ఆనాడు 'నమస్తే తెలంగాణ' పత్రికలో గొప్పగా చెప్పుకున్నారు. మరి, కేసీఆర్‌తో స్నేహంగా ఉన్న జగన్.. ఆ స్టేను నాలుగేళ్ల పాటు ఎందుకు ఎత్తివేయించలేకపోయారు? ఇప్పుడు అధికారం కోల్పోయాక 'గొడ్డలి పార్టీ' నాయకులు సమీక్షలు, రౌండ్ టేబుల్ సమావేశాల పేరుతో కొత్త నాటకాలు ఆడుతున్నారు. ఈ సమీక్షలు మీ తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టుకుని, ఐదేళ్లలో మీరేం చేశారో ఆత్మపరిశీలన చేసుకోండి" అని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు.

**ఖర్చులో పోలికే లేదు :** టీడీపీ ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై ఉన్న చిత్తశుద్ధికి ఖర్చు చేసిన నిధులే నిదర్శనమని సోమిరెడ్డి పేర్కొన్నారు. "మేం అధికారంలోకి వచ్చిన వెంటనే 24 నెలల్లోనే ప్రాజెక్టులపై రూ. 12,484 కోట్లు ఖర్చు చేశాం. మరో రూ. 10 వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ మీరు 2019 నుంచి 2024 వరకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయగలరా? వైసీపీ నేత, ఉరవకొండ ఇన్‌ఛార్జ్ విశ్వేశ్వర్ రెడ్డే స్వయంగా తమ ప్రభుత్వ హయాంలో సీమకు ఏమీ చేయలేకపోయామని అంగీకరించారు. దీన్నిబట్టి చూస్తే రాయలసీమకు ద్రోహం చేసింది ఎవరో స్పష్టమవుతోంది" అని విమర్శించారు.

**చరిత్ర టీడీపీది.. విధ్వంసం వైసీపీది :** తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, వాటిని అత్యధికంగా పూర్తి చేసింది స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు అని సోమిరెడ్డి గుర్తుచేశారు. "జగన్ రెడ్డి జీఓ 365 పేరుతో రాయలసీమలోని 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేశారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే 39 మంది ప్రాణాలు కోల్పోయారు. కృష్ణా జలాల్లో మిగులు జలాలు కోరబోమని బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు లేఖ రాసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీమకు తీరని అన్యాయం చేశారు. జలయజ్ఞం పేరుతో మీరు చేసింది ధనయజ్ఞం మాత్రమే" అని ఆరోపించారు.

**మైక్రో ఇరిగేషన్‌ను చంపేశారు :** రాయలసీమ వంటి కరవు ప్రాంతానికి అత్యంత కీలకమైన మైక్రో ఇరిగేషన్ (బిందు, తుంపర సేద్యం) పథకాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సోమిరెడ్డి మండిపడ్డారు. "చంద్రబాబు హయాంలో 5 ఎకరాల సబ్సిడీని 10 ఎకరాలకు పెంచి, డ్రిప్ ఇరిగేషన్‌లో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపాం. కానీ జగన్ రాగానే ఆ పథకాన్ని రద్దు చేశారు. దీంతో రాయలసీమ రైతులు తీవ్రంగా నష్టపోయారు. పులివెందుల రెడ్లే తన వద్దకు వచ్చి ఈ విషయం అడుగుతున్నారని అప్పటి వ్యవసాయ మంత్రి కన్నబాబు జగన్‌తో చెప్పినా, 'నీ పని నువ్వు చూసుకో' అని విసుక్కున్నారంటే సీమ రైతులపై ఆయనకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది" అని సోమిరెడ్డి అన్నారు.

**కూటమి ప్రభుత్వం కార్యాచరణ :** ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టిందని సోమిరెడ్డి తెలిపారు. "నిర్వీర్యమైన పోలవరం ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టాం. కృష్ణా డెల్టాకు నీళ్లు లేకపోతే పట్టిసీమ ద్వారా 7 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నాం. రూ. 35,313 కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చంద్రబాబు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిజాయతీగా, కష్టపడి పనిచేస్తున్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు రాయలసీమ పేరు ఎత్తే అర్హత కూడా లేదు" అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారు

చేతులు దులుపుకునేవారు కాదన్నారు. ఇప్పటికైనా బాధితులకు రూ.కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## అప్పట్లో మత్స్యకారులు చనిపోతే.. కనీసం పరామర్శించారా?

మరణ ధ్రువీకరణ పత్రాలూ ఇవ్వలేదని దుయ్యబట్టారు. దీంతో నష్టపరిహారం అందక, పింఛన్లు రాక వారు ఆర్థికంగా చితికిపోయారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపే ఆ 63 కుటుంబాలకు రూ.3.15 కోట్ల ఆర్థికసాయం అందించామని తెలిపారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్నిప్రమాదం సంభవించి 45 బోట్లు కాలిపోతే సీఎంగా ఉండి బాధితుల్ని జగన్ పరామర్శించలేదని విమర్శించారు. ఇప్పుడు విశాఖ వద్ద సముద్రంలో బోటు మునిగి, మత్స్యకారులు గల్లంతైన ఘటనలో శవ రాజకీయం చేయాలని జగన్ చూస్తున్నారని మండిపడ్డారు. పరామర్శ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని విరుచుకుపడ్డారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

**ఘటన జరిగిన వెంటనే రంగంలోకి నేవీ, కోస్ట్ గార్డ్ సిబ్బంది**

"పడవ ప్రమాదం జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించింది. సీఎం చంద్రబాబు నేవీ, కోస్ట్‌గార్డ్ అధికారులు, అధునాతన రెస్క్యూ పడవలతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రాణాలతో బయటపడ్డ చిన్నా అనే మత్స్యకారుడి సమాచారంతో దాదాపు 72 గంటలు గాలించినా గల్లంతైన ఆరుగురి ఆచూకీ లభించలేదు. కోస్ట్‌గార్డ్ నివేదిక, పోలీసులు, మత్స్యశాఖ, రెవెన్యూ అధికారులతో ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీ సర్టిఫికేషన్ ఆధారంగా వారు మరణించారని నిర్ధారించారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థికసాయం అందజేశాం. ప్రాణాలతో బయటపడ్డ చిన్నాకు తక్షణసాయంగా రూ.50వేలు అందించాం. ఇలాంటి ప్రమాదాన్ని కూడా రాజకీయం చేయాలని జగన్ కుట్రలు పన్నుతున్నారు" అని కొల్లు రవీంద్ర దుయ్యబట్టారు.

**జగన్ పర్యటన నేపథ్యంలో తీవ్ర ఆందోళనలో మత్స్యకారులు**

జగన్ అక్కడ అడుగుపెట్టి కులాలు, గ్రామాల చిచ్చు పెడతారని మత్స్యకారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని కొల్లు రవీంద్ర అన్నారు. "తరతరాలుగా చెరువులపై మత్స్యకారులకు ఉన్న హక్కుల్ని లాక్కుని వాటిని వైకాపా వాళ్లకు జగన్ దోచిపెట్టారు. కనీసం వల ముక్క కూడా ఇచ్చిన పాపాన పోలేదు. చివరికి హుద్‌హుద్ తుపాను సమయంలో చంద్రబాబు కట్టిన ఇళ్లనూ లబ్ధిదారులకు అప్పగించకుండా మోసం చేశారు. వాహనమిత్ర, రైతుభరోసా వస్తే మత్స్యకార భరోసా రాదంటూ జీవో 30 తెచ్చి వేధించారు. అలాంటి మీరు ఏ మొఖం పెట్టుకొని పరామర్శలకు వెళుతున్నారు" అని రవీంద్ర ప్రశ్నించారు.

## క్షేత్రస్థాయికి వెళ్తేనే సంతృప్తి.. వాస్తవాలు తెలుస్తాయి

మరొకొన్ని విభాగాల్లో అనూహ్య వృద్ధి కనిపిస్తోంది. లక్ష్యాల మేరకు ముందుకెళ్తే 15 శాతం వృద్ధిరేటు సాధ్యమవుతుంది. రాబోయే రోజుల్లో కేపీఐ ఇండికేటర్ల ద్వారా నెలవారీ ఆర్థిక నివేదిక తయారు చేయాలి. మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల క్షేత్ర పర్యటనపై షెడ్యూల్ ఇచ్చాం. క్షేత్రస్థాయికి వెళ్లాలంటే నాతో సహా ఎవరికీ ఆసక్తి ఉండదు. కానీ.. వెళ్తే మాత్రం చాలా సంతృప్తి ఉంటుంది. వాస్తవాలు తెలుస్తాయి. పీజీఆర్ఎస్‌లో జీరో పెండింగ్ లక్ష్యంగా పనిచేయాలి. ఎలక్ట్రిక్ వాహనాలను మరింత ప్రోత్సహించాలి. ఎల్‌నినో కారణంగా వర్షపాతంలో 25 శాతం లోటు ఉంది" అని చంద్రబాబు అన్నారు.

## సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఏపీ రాజకీయ వర్గాల్లో, ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది.తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముద్రగడ, 1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు.

రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితులు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా, 2016లో తునిలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'కాపు ఐక్య గర్జన' సభ, తదనంతర పరిణామాలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి.

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన రాజకీయ వైఖరి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడిస్తానని సవాల్ విసిరారు. ఆ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముద్రగడ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా మార్చుకున్నారు.గత ఏడాది కాలంగా వయసు రీత్యా పలు ఆరోగ్య సమస్యలతో ఆయన తరచూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ముద్రగడకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.



## న్యాయవాది అనిల్‌కు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి అభినందనలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)**

పొదిలి పట్టణంలోని నూతనంగా న్యాయవాది గజ్జాల అనిల్‌బాబు తన బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం పొదిలిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డిని అనిల్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. అనిల్ ఆహ్వానం మేరకు స్థానిక గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ వీధిలో ఏర్పాటు చేసిన అనిల్ నూతన బ్రాంచ్‌ను విగ్నేష్‌రెడ్డి సందర్శించి ఆత్మీయ అభినందనలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని పేదలకు అండగా నిలవాలని విగ్నేష్‌రెడ్డి సూచించారు. అనంతరం గజ్జా అనిల్ విగ్నేష్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, గొట్లగట్టు మాజీ సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్), రాజు, గని, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కొత్తపట్నం, ఒంగోలు పట్టణానికి చెందిన కొందరు, ఒంగోలు మండలంకు సంబంధించిన ప్రజలు రకరకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కొత్తపట్నం మండలం పోలీస్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. స్థానిక అధికారులను కూడా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.

## ముద్రగడ పద్మనాభం మృతి వైసీపీకి తీరని లోటు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**

కాపు ఉద్యమ నాయకుడు మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్రగడ పద్మనాభం మృతి వైసీపీకి కాపు ఉద్యమానికి తీరని లోటు అని దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సంతాపం తెలియజేశారు. ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వలేటివారిపాలెంలో కందుకూరు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### అదే రోజు సాయంత్రం సమీర్ పాలెంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, వలేటివారిపాలెం, జులై 14)**

కందుకూరు నియోజకవర్గ స్థాయి 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బుధవారం ఉదయం వలేటివారిపాలెంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ పాల్గొంటారన్నారు. ప్రజలు తమ అర్జీలు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చన్నారు. కందుకూరు నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారం పొందాల్సిందిగా ప్రజలను ఆయన కోరారు.

**సాయంత్రం పల్లె నిద్ర**

శుక్రవారం సాయంత్రం సమీర్‌పాలెం గ్రామంలో జిల్లా కలెక్టర్ పి రాజబాబు 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గ్రామంలోనే బస చేసి, స్థానిక ప్రజల సాధక బాధకాలను స్వయంగా తెలుసుకోనున్నారు.




ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

15.07.26 బుధవారం


## పునరావాస కాలనీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 14)

మార్కాపురం మండలంలోని గోగుల దిన్నె ఇలాగాలో సుంకేసుల గ్రామస్తులు కేటాయించిన పురావసకాలనీ ని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత మంగళవారం పరిశీలించారు. అక్కడ చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనులను ▶4లో

## మౌలిక వసతులు కల్పనకు త్వరితగతిన చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 14)

వెలుగొండ ప్రాజెక్టు పునరావాస కాలనీలో మౌలిక వసతులు కల్పనకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో రెవెన్యూ, వెలిగొండ ప్రాజెక్టు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, నీటి వసతి, పైపులైన్లు, ఇతర సదుపాయాలను అక్కడ ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు నెలాఖరుకు అన్ని కాలనీలో వసతులను పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ▶4లో

పంపిణీని పర్యవేక్షించేలా
ఏపీఏఐఎంఎస్ యాప్
ఈ–క్రాప్ లేకపోయినా
వాస్తవ సాగుదారులకు
ఎలాంటి ఇబ్బందీ లేకుండా
అందిస్తాం
ఎమ్మార్పీ ఉల్లంఘిస్తే కఠిన
చర్యలు
కలెక్టర్ రాజాబాబు
హెచ్చరిక
జిల్లాలో ‘ సర్ ’ డిజిటైజేషన్
100% పూర్తి

## ఎరువులపై ఆందోళన వద్దు

### అవసరం మేరకు సరఫరాకు చేస్తాం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 14)

జిల్లాలో యూరియా, డీఏపీ లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ పిరాజాబాబు స్పష్టం చేశారు. అవసరం మేరకు వీటిని సరఫరా చేసేలా పర్యవేక్షించేందుకు ప్రభుత్వం నూతనంగా ఏపీ ఏఐఎంఎస్ యాప్ ను తీసుకువచ్చింది అన్నారు. ఎరువుల సరఫరాకు తీసుకుంటున్న చర్యలను, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్ ) ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు మంగళవారం ఆయన ప్రకాశం భవన్లో ప్రత్యేకంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ క్రాప్ సర్వే (ఈ క్రాప్) ద్వారా రైతులకు వారి పంటల విస్తీర్ణాన్ని బట్టి ఎరువులు సరఫరా చేస్తామన్నారు. ఈ యాప్ ద్వారా డీఏపీ, యూరియా సరఫరాను మాత్రమే పర్యవేక్షిస్తామని, ఇతర ఎరువులకు గతంలో మాదిరిగానే పంపిణీ చేస్తామన్నారు. రైతు సేవా కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డీలర్ల ద్వారా ఎరువుల పంపిణీ ఉంటుందన్నారు. డీలర్లు ఎవరైనా ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ రేటుకి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అధిక మోతాదులో యూరియా వాడకం వలన భూసారం కోల్పోవడంతో పాటు ఆ పంట ఉత్పత్తులను తినడం వలన ఆరోగ్యం పైనా ప్రతికూల ప్రభావం చూపుతుదన్నారు. ఈ క్రాప్ లో పంట వివరాలు నమోదు కాని రైతులెవరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ చెప్పారు. సంబంధిత పంట వివరాలు, విస్తీర్ణాన్ని మండల వ్యవసాయ అధికారి ధ్రువీకరిస్తే ఆ మేరకు ఎరువులు అందేలా చూస్తామన్నారు. యూరియా బస్తాధర రూ.266గా నిర్ణయించామన్నారు. అంతకు మించిన ధరకు విక్రయిస్తే డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో గత ఏడాది ఏప్రిల్ 1 నుంచి జూలై 31 వరకు 10 వేల 900 మెట్రిక్ టన్నులు విక్రయించామని, ఈ ఏడాది సమగ్రంగా పర్యవేక్షించడం ద్వారా 5,342 మెట్రిక్ టన్నుల యూరియాను ఇప్పటివరకు విక్రయించామన్నారు. సోషల్ ఫారెస్ట్రీ ప్రాంతాలలో విచక్షణారహితంగా వాడకాన్ని తగ్గించినట్లు చెప్పారు.

100 శాతం డిజిటైజేషన్ : జిల్లాలో 1649 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో 13,99,006 మంది ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వీరిలో 40,737 మంది ఓటర్లు చనిపోయారని, 23,025 మంది ఓటర్లు శాశ్వతంగా వలస వెళ్లారని చెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ పత్రాలను 100% డిజిటైజేషన్ చేశామన్నారు. మ్యాపింగ్ ప్రక్రియ 90.75 శాతం అయిందన్నారు. ప్రస్తుతం ఎన్యుమరేషన్ గడువును ఎన్నికల సంఘం పది రోజులు పొడిగించినందున పూర్తిస్థాయిలో అర్హులందరూ ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు కొనసాగిస్తామన్నారు. బిఎల్ఓలకు క్షేత్రస్థాయిలో బిఎల్ఏలు సహకరిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి వెంకటరమణ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ పాల్గొన్నారు.

## సరైన నివేదికలతో హాజరై సమాధానాలు చెప్పేందుకు సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ పి రాజబాబు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూలై 14)

కలెక్టరేట్‌లో బుధవారం జరిగే డిఆర్సి సమావేశంకు సంబంధించి అధికారులందరూ సరైన నివేదికలతో హాజరయ్యి సమాధానాలు చెప్పుటకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి రాజబాబు సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో బుధవారం నిర్వహించనున్న డిఆర్సి సమావేశానికి సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమీక్షిస్తూ గత నవంబర్ 2025న జరిగిన డిఆర్సి సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన పలు అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు సమస్యలు, అన్నదాత సుఖీభవ, ఆర్డబ్ల్యూఎస్, తదితర అంశాలను ప్రజా ప్రతినిధులు లేవనెత్తే అవకాశం ఉన్నందున విషయాలను కూలంకుషంగా వివరించే విధంగా సంబంధిత అధికారులు ఉండాలన్నారు. సమస్యలను సమగ్రంగా వివరించాలని అంతే కాకుండా ఆర్థిక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతుల కోసం వైసిపి పోరుబాట

### ఈ నెల 16, 17 తేదీలలో నిరసన దీక్షలు

### కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన

### జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 14)

పొగాకు రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వైయస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ఈ నెల 16న కనిగిరి, 17 న ఒంగోలులో “పొగాకు రైతు దీక్ష” కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఒంగోలులోని వైసిపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పొగాకు రైతు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం బూచేపల్లి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, పండించిన పంటకి గిట్టుబాటు ధర లేక, కనీసం కూలీలకు డబ్బులు కూడా చెల్లించే పరిస్థితి లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే రెండు సార్లు అధికారులతో మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని చెప్పినా, కంపెనీలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. జిల్లాలో వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు పొగాకు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి, స్వయంగా రైతుల కష్టాలు తెలుసున్న వ్యాపారులనుండి స్పందన లేదన్నారు. అందుకే పొగాకు రైతుల కష్టాలు ▶మిగతా 4లో

## బావ హత్య కేసులో ప్రధాన నిందితుడు కుటుంబంతో సహా ఆత్మహత్య





(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 14)

ఓ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి మంగళవారం కుడుముల హరికృష్ణ కుటుంబ సభ్యులు నలుగురు కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వేస్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. కుడుముల హరికృష్ణ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి బలవన్మరణానికి పాల్పడ్డాడు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండల వ్యవసాయాధికారి ఎన్ శ్రీహరి హత్య కేసులో హరికృష్ణ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. పరారీలో ఉన్న అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం సింగరాయకొండ రైల్వేస్టేషన్‌కు భార్యా పిల్లలతో కలిసి వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. హరికృష్ణ జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా అతడిని పోలీసులు గుర్తించారు. జూన్ 15న బుచ్చిరెడ్డిపాలెం మండల వ్యవసాయాధికారి శ్రీహరిని తన బావమరిది హరికృష్ణ కారులో పెంచలకోనకు తీసుకెళ్లారు. తిరిగి వస్తుండగా మార్గమధ్యలో శ్రీహరి మృతిచెందారు. గుండెపోటుతో చనిపోయినట్లు చిత్రీకరించారు. ఆయన శరీరం పై గాయాలున్నట్లు మృతుడి బంధువులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ మాతంగి శ్రీనివాసరావు పరిశీలించి వెళ్లిపోయారు. కేసు నమోదుగానీ, అనుమానితులను విచారించడంగానీ చేయలేదు. తన భర్త హత్యకు గురయ్యారని శ్రీహరి భార్య లావణ్య పీజీఆర్ఎస్‌లో జులై 6న ఫిర్యాదు చేశారు. దీని పై నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత విచారణ చేయాలని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావును ఆదేశించారు. కుక్కలను చంపే ఇంజెక్షన్లు ▶మిగతా 4లో

# బావ హత్య కేసులో ప్రధాన నిందితుడు కుటుంబంతో సహా ఆత్మహత్య







ఇచ్చి బావమరిది హరికృష్ణ ఆస్తికోసం శ్రీహరిని చంపేసినట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఇదే కేసులో పోలీసుల నిర్లక్ష్యం పై బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది 23 మందిని ఒకేసారి జిల్లా ఎస్పీ బదిలీ చేశారు. సీఐను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి వీఆర్‌కు పంపిస్తూ ఆదేశాలిచ్చారు. సింగరాయకొండ రైల్వే స్టేషన్ సమీపంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందిన సంఘటన తెలుసుకున్న నెల్లూరు రైల్వే డీఎస్పీ మురళీధర్, రైల్వే ఇన్‌స్పెక్టర్ మౌలా షరీఫ్, ఒంగోలు ఆర్‌పి ఎస్ఐ టి శ్రీరామ్, సింగరాయకొండ సిఐ వై శ్రీహరిలు పరిశీలించారు. గుంటూరు ఎఫ్ఎస్ఎల్ నిపుణుల బృందం, ప్రకాశం జిల్లా క్లూస్ బృందం సంఘటన స్థలాన్ని సందర్శించి ఆధారాలను సేకరించారు. మంగళవారం మధ్యాహ్నం 1.20 గంటల సమయంలో కుడుముల హరికృష్ణ (33), భార్య ప్రణీత (30), కుమార్తె మోహాంబిక (4), కుమారుడు కౌశిక్ కృష్ణ (3) సింగరాయకొండ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెం.2 ఉత్తర వైపున గూడ్స్ రైలుకు ఢీకొని మృతి చెందారు. ప్రాథమిక విచారణలో మృతుడు కుడుముల హరికృష్ణ బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్ క్రైం నెం.149/2026 కేసులో మొదటి నిందితుడిగా ఉన్నట్లు తెలిసింది. ఈ సంఘటన పై ఒంగోలు రైల్వే పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం.73/2026, సెక్షన్ 194 బిఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన పై మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

## పొగాకు రైతుల కోసం వైసిపి పోరుబాట

చూసి వైస్సార్సీపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి రైతుల నుండి పొగాకు కొనుగోలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1000 కోట్లు మార్కెట్ ఫెడ్ కు కేటాయించాలన్నారు. ఇప్పటికి జిల్లాలో 30% మాత్రమే పొగాకు కొనుగోలు చేశారని ఇంకా 70% రైతుల వద్దే పొగాకు వుందని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 16న కనిగిరిలో, 17 న ఒంగోలులో పొగాకు రైతులతో కలిసి దీక్షలు చేసి ప్రభుత్వం పై వత్తిడి తీసుకొస్తామన్నారు. అప్పటికి రైతులకు న్యాయం జరగకపోతే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఏ విధంగా పోరుబాట చేయాలో నిర్ణయిస్తామన్నారు. జిల్లాలోని రైతులు కనిగిరి ఒంగోలులో జరిగే పొగాకు రైతు దీక్షలో పాల్గొనవలసిందిగా కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి చుండూరు రవిబాబు, కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు మారెడ్డి సుబ్బారెడ్డి, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు మారెళ్ల బంగారు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కాలనీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా పునరావాసుల కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలన్నారు. త్వరలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కానున్న నేపథ్యంలో పునరావాసులకు కేటాయించిన స్థలాల్లో అంద రూ ఇలా నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, వెలిగొండ ప్రాజెక్ట్ ఎస్ఈ అబూ తాలిం, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, తాహసిల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పనకు త్వరితగతిన చర్యలు చేపట్టండి

అదే విధంగా పునరావాస పరిహారం కింద ఇంకా ఎంతమందికి డబ్బులు ఇవ్వాలి వంటి అంశాలను వారంలో లిస్ట్ తయారు చేసి ఇవ్వాలని రెవెన్యూ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు వెలుగొండ ప్రాజెక్టు ఎస్ ఈ అబూ తాలిం, ఈఈ శ్రీనివాసరావు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, కంభం ఎస్‌డిసి సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి













(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

పొదిలి మండలం, పట్టణంలో సుమారు 17 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని 10 గ్రామాల్లో లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి చెక్కులను అందజేయడంతో పాటు వారి ఆరోగ్య వివరాలు కనుక్కోవడంతో పాటు మీకు అండగా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. సీఎం సహాయనిధి చెక్కులు పొందిన వారిలో మండలంలోని సన్నెబోయిన రమణమ్మ (అక్కచెరువు) రూ.20,708, కొన్ని సోమయ్య (ఈగలపాడు) రూ.1,07,823, ప్రొద్దుటూరు ఆదామ్ బి (కాటూవారిపాలెం) రూ.31,352, ఆరికట్ల కోటయ్య (కొండాయపాలెం) రూ.32,100, మీగడ భాగ్యలక్ష్మి (మాదాలవారిపాలెం) రూ.28,920, బూచిరాజు హరికృష్ణ (మల్లవరం) రూ.41,084, ఆవుల అశ్విని (మునగపాడు) రూ.20,000, మోదాల వెంకటేశ్వర్లు (నాగరాజుకుంట) రూ.38,147, పిన్నిక నాగేంద్రమ్మ (సూదనగుంట) రూ.21,588, బూచిరాజు వెంకమ్మ (తలమల్ల) రూ.23,920, నిడమనూరు కోటేశ్వరమ్మ (తీగదుర్తిపాడు) రూ.35,000, బూచి వెంకట నాగమల్లేశ్వరి (ఉప్పలపాడు) రూ.25,460, కరిచేటి కుసుమకుమారి (ఏలూరు) రూ.24,001 వెరసి రూ.4,50,103లు, పొదిలి పట్టణంలో ఓబులశెట్టి రాజ్యలక్ష్మి రూ.30,028, గొంగటి గిరికుమారి రూ.56,441, ముల్ల జమీల రూ.24,001, షమీనా సుల్తానా రూ.1,26,385లు వెరసి రూ.2,36,855లు చెక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి మెడికల్ బోర్డు మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, మండల పార్టీ అద్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, మండల, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్‌బాబు, షేక్ కాలేషా, పొదిలిమ్మ గుడి ఛైర్మన్ ముని శ్రీనివాసులు, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి (హనీమూన్), సోమయ్య, తల్లమల్ల వెంకట్రావు, పట్టణ తెలుగుయువత, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాములపాడు, ఈగలపాడులలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### ఖరీఫ్ పంటలకు బీమా స్వచ్ఛందంగా నమోదు చేసుకోవాలి

### వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వర్షాధార పంటలకే ప్రాధాన్యత ఇవ్వాలి

### మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

మండల పరిధిలోని పాములపాడు, ఈగలపాడు గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయశాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు రైతులతో మాట్లాడారు. ఈ సంవత్సరం ఎలినినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే కంది, సజ్జ, మినుములు, అలసంద, జొన్న, కొర్ర వంటి వర్షాధార పంటలను సాగు చేయాలని ఆయన సూచించారు. రైతులు తాము సాగు చేసిన పంటలకు సంబంధించి ఈ-పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు. భవిష్యత్తులో అతివృష్టి లేదా అనావృష్టి కారణంగా పంట నష్టపోతే ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం, పంటల బీమా, మద్దతు ధర మరియు సున్నా వడ్డీ పథకాల లబ్ధి పొందడానికి ఈ-పంట నమోదు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి, కంది, సజ్జ, మినుము, నువ్వులు, మరియు ఎండుమిరప పంటలకు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద రైతులు స్వతహాగా తమ వాటా ప్రీమియం చెల్లించి బీమా నమోదు చేసుకోవాలన్నారు. వరి ఎకరాకు రూ. 860, ఎండుమిరప రూ. 4,500, కంది రూ. 430, మినుములు రూ. 205, నువ్వులు రూ. 180, సజ్జ రూ. 156ల ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. కంది, సజ్జ, మినుము, నువ్వు, మిరప పంటల భీమా నమోదుకు జులై 31 వరకు, ఓరి పంటకు ఆగస్టు 15 వరకు గడువు ఉంటుంద ని వ్యవసాయ అధికారి వెల్లడించారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, పంట ధ్రువీకరణ పత్రం ,బ్యాంకు ఖాతా పుస్తకం, ఫోన్ నెంబర్ వివరాలతో సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ స్వతహాగా నమోదు చేసుకోవాలని సూచించారు. కౌలు రైతులు గ్రామ రెవిన్యూ అధికారులను సంప్రదించి పంట సాగు హక్కు పత్రం పొంది బీమా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉద్యానవన సహాయకులు మను కిరణ్, వ్యవసాయశాఖ సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య వ్యాపారస్తులకు ఘన సన్మానం

### వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో కార్యక్రమం

### ఎనిమిది రంగాల వ్యాపారస్తులను సత్కరించిన చార్టర్ గవర్నర్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్







(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

సమాజ ఆర్థిక వృద్ధిలోనూ, నిరంతర ప్రజా సేవలోనూ ఆర్యవైశ్య వ్యాపారస్తుల పాత్ర వెలకట్టలేనిదని జిల్లా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ చార్టర్ గవర్నర్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్ కొనియాడారు. ఆర్యవైశ్య వ్యాపారస్తుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, మన సంప్రదాయాన్ని గౌరవిస్తూ సంస్థ తరుపున జిల్లాలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ సాదు వెంకట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వ్యాపార రంగంలో రాణిస్తున్న ఆర్యవైశ్యుల శ్రమను గుర్తించి, వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అన్నారు. సమాజంలోని వివిధ విభాగాలకు చెందిన ఎనిమిది మంది ముఖ్య వ్యాపారస్తులను ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు శాలువాలు కప్పి, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. సన్మాన మహోత్సవంలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ప్రముఖ సభ్యులు కొత్తూరు చెంచు సుధీర్, మునగ సత్యనారాయణ, నేరెళ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొని వ్యాపారస్తులకు అభినందనలు తెలియజేశారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి, వారి గుర్తింపునకు వాసవి జాగృతి సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా సభ్యులు స్పష్టం చేశారు.

## బాధిత కుటుంబానికి రూ.50,000 ఆర్థిక సహాయం

### పీ4లో భాగంగా వైపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అందజేత





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జూలై 14)

నియోజకవర్గంలోని త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పలపాటి తిరుమలబాబు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రిలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎరిక్షన్ బాబు, ఈ క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో అమలవుతున్న పి 4 కార్యక్రమంలో భాగంగా, మానవతా దృక్పథంతో తన వంతు సహాయంగా రూ.50,000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే పి4 కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని, భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెల్లాల సంజీవరాయు స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి దంపతులు





**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 14)**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వెల్లాల ఆలయ పునర్నిర్మాణం అనంతరం, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ప్రభావతమ్మ దంపతులు తమ కుటుంబ సమేతంగా శ్రీ వెల్లాల సంజీవరాయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. రఘురామిరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి వేదమంత్రాల మధ్య ఆశీర్వచనం (వేదాశీర్వచనం) అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ






**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)**
వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వి207ఏ రీజన్ 3 పొదిలి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ చెవిటి కమలహాసన్, లక్ష్మీకుమారి దంపతులచే పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు ఆర్యవైశ్య వ్యాపారస్తుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది విద్యార్థులకు వైట్ బుక్స్, పెన్నులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరీమూన్ బి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నివాసానికి మంత్రి నారా లోకేష్



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 14)**
రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నివాసానికి వెళనున్నట్లు మంత్రి కార్యాలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తల్లి పుట్టా పోలమ్మ ఇటీవల అకాల మరణం చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ప్రొద్దుటూరులోని ఎమ్మెల్యే నివాసానికి మంత్రి లోకేష్ చేరుకుని స్వర్గీయ పుట్టా పోలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయనున్నారు.

# ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం

**జిల్లా రూరల్ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ**
**మాధవరం, ఒంటిమిట్ట, రాజంపేట అమ్మవారిశాలల అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ సంఘం బృందం**

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జులై 14)**
కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ నేతృత్వంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా పలు అమ్మవారి శాలల సందర్శన, మర్యాదపూర్వక కలయికల కార్యక్రమం ఘనంగా సాగింది. జిల్లాలోని ఆర్యవైశ్య బంధువులను ఏకం చేయడం, సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది. పర్యటనలో భాగంగా మాధవరం అమ్మవారి శాల అధ్యక్షులు సోమిశెట్టి ఉమామహేశ్వరరావు, ఒంటిమిట్ట అమ్మవారిశాల అధ్యక్షులు సోమిశెట్టి మనోహర్ బాబు, రాజంపేట అమ్మవారి శాల అధ్యక్షులు గ్రంధి నాగ సత్యనారాయణలను కడప జిల్లా ఆర్యవైశ్య రూరల్ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి సంఘంలో కీలక బాధ్యతలను అప్పగిస్తూ, ఆర్యవైశ్య కడప జిల్లా రూరల్ సంఘం ఉపాధ్యక్షులుగా నియమిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆయా ప్రాంతాలలోని అమ్మవారిశాలలను సందర్శించిన సందర్భంగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీల తరపున జిల్లా రూరల్ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, సెక్రటరీ సివి నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిశెట్టి ప్రసాద్, మరియు కొలిశెట్టి సుబ్బారావులకు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారం జరిగింది. అనంతరం వేద పండితులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



**ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం**

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ 'జిల్లాలో ఆర్యవైశ్యులకు ఏ సమస్య తలెత్తినా రూరల్ సంఘం తరఫున ఎల్లప్పుడూ అండగా ఉండి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు, స్థానికంగా పరిష్కారం కాని సమస్యలను రాష్ట్ర మహాసభ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం. ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉంటూ, గ్రామ స్థాయి నుండి మహాసభ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టి విజయవంతం చేయాలి. ఈ పర్యటనలో నూతనంగా నియామకమైన ఉపాధ్యక్షులతో పాటు,గాదంశెట్టి రాజా, బియ్యపు నరసింహ ప్రసాద్, దేవతి మోహన్, పత్తి నాగరాజు, ఆయా అమ్మవారి శాలల కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు, యువజన విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# వాస్తవాలను నిర్ధారించకుండా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**
ఒంగోలు గోపాల్‌నగర్ ప్రాంతానికి చెందిన ఓ బాలుడి మరణానికి సంబంధించి పలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న కథనాలపై పోలీసులు విచారణ చేపట్టగా, సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న పలు కథనాలకు వాస్తవ ఆధారాలు లేవని ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఒన్ టౌన్ సిఐ విజయకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో మాట్లాడారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, ఒంగోలు గోపాల్‌నగర్ ఫస్ట్ లైన్ ఎక్స్‌టెన్షన్‌కు చెందిన కటారి కిరణ్ కుమార్, నాగలత దంపతులకు మొదటి సంతానంగా కటారి రిత్విక్ కళ్యాణ్ చక్రవర్తి (6 సంవత్సరాలు) జన్మించాడు. బాలుడు పుట్టుకతోనే పక్షవాతం కారణంగా అంగవైకల్యంతో బాధపడుతున్నాడు. బాలుడి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేందుకు తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు చేయించినప్పటికీ ఆశించిన ఫలితం లభించలేదు. వైద్యుల సూచన మేరకు అనంతరం బాలుడిని ఇంటి వద్దే సంరక్షిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో నెల్లూరుజిల్లా, కొడవలూరు మండలం, కొడవలూరు గ్రామానికి చెందిన సయ్యద్ మోబీనా (పావని) తిరుపతిలో నివాసం ఉంటున్న సమయంలో ఆమె వద్దకు బాలుడిని తీసుకెళ్లారు. అక్కడ ఆమె బాలుడికి చేతులు, కాళ్లకు మర్దన చేయడంతో కొంత మేర ఆరోగ్య పరిస్థితిలో మెరుగుదల కనిపించినట్లు బాలుడి

**ఒన్ టౌన్ సిఐ విజయకృష్ణ**




తల్లిదండ్రులు తమ వాంగ్మూలంలో పేర్కొన్నారని సిఐ తెలిపారు. తదుపరి బాలుడి తల్లి రెండోసారి గర్భవతి కావడంతో బాలుడి సంరక్షణ సౌలభ్యం కోసం కొంతకాలం పాటు సయ్యద్ మోబీనా సంరక్షణలో ఉంచినట్లు తెలిపారు. అనంతరం తల్లి ప్రసవం జరిగిన తర్వాత బాలుడిని తిరిగి ఒంగోలుకు తీసుకువచ్చారు. బాలుడి ఆరోగ్యం మరింత మెరుగుపడాలనే ఉద్దేశంతో సయ్యద్ మోబీనా (పావని) ని సుమారు నెలన్నర క్రితం ఒంగోలుకు తీసుకువచ్చి గోపాల్‌నగర్‌లో అద్దె ఇంటిలో నివాసం ఏర్పాటు చేశారు. అప్పటి నుండి బాలుడిని ప్రతి రోజూ ఆమె వద్దకు తీసుకెళ్లి మర్దన చేయించేవారని విచారణలో తెలిసిందన్నారు. గత నాలుగు రోజులుగా బాలుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆహారం కూడా సరిగా తీసుకోలేకపోయాడు. ఈ నేపథ్యంలో 12వ తేదీ ఉదయం సుమారు 11 గంటల సమయంలో బాలుడి ఆరోగ్యం క్షీణించి, తల్లిదండ్రుల సమక్షంలోనే మృతి చెందినట్లు వారు తెలిపారని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి బాలుడి తల్లిదండ్రుల వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలను వీడియో రూపంలో కూడా రికార్డు చేయడం జరిగిందన్నారు. రికార్డ్ చేసిన వీడియోలు జత పరచడం అయ్యింది. కావున ఈ ఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న నిర్ధారణ లేని, అవాస్తవ కథనాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. వాస్తవాలను నిర్ధారించకుండా తప్పుడు ప్రచారం చేయడం లేదా అలాంటి సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడం మానుకోవాలని ప్రజలకు సూచిస్తున్నట్లు సిఐ ఆ ప్రకటనలో తెలిపారు.



# ఎస్ఐఆర్ పొడిగించిన గడువు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**
**24 వరకు బీఎల్ఓల ఇంటింటి సందర్శన, గణన పత్రాల సేకరణ**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 14)**
రాష్ట్రంలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి భారత ఎన్నికల సంఘం ఈ నెల 24 వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగించుకుని జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి అభ్యర్థన మేరకు భారత ఎన్నికల సంఘం సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)ప్రక్రియకు నిర్దేశించిన గడువులకు అనుగుణంగా ఇంటింటి సర్వే, గణన పత్రాల సేకరణ, అర్హులైన ఓటర్ల నమోదు, వివరాల పరిశీలన వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరి వివరాలు నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా ప్రజలు ఎస్ఐఆర్ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇంకా గణన పత్రాలు సమర్పించని వారు, ఓటరు వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైన వారు జూలై 24 లోపు తమ పరిధిలోని బీఎల్ఓలకు అవసరమైన పత్రాలు, వివరాలు అందజేసి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు, సిబ్బంది, ప్రజలు సమిష్టిగా సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

**సవరించిన షెడ్యూల్ ఇలా...** జూన్ 15 నుంచి జూలై 24 వరకు బీఎల్ఓల ఇంటింటి సందర్శన, గణన పత్రాల సేకరణ. జూలై 24 నాటికి పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పూర్తి. జూలై 31న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణ. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ. సెప్టెంబర్ 28లోపు క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం. అక్టోబర్ 3, 2026న ఆంధ్రప్రదేశ్ తుది ఓటర్ల జాబితా ప్రచురణ.

# తక్షణమే 12వ పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలి
# ఫ్యాప్టో ప్రకాశం జిల్లా డిమాండ్

**ఒంగోలులో ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ, మానవహారం, ధర్నా**
**సమస్యల పై కలెక్టర్ కి మెమోరాండం**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 14)
తక్షణమే 12వ పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం ప్రకాశం జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ర్యాలీ, పికెటింగ్ ధర్నా నిర్వహించారు. పాత జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ర్యాలీకి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కే ఎర్రయ్య నాయకత్వం వహించగా, జిల్లా సెక్రటరీ జనరల్ ఎస్ఎండి రఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫ్యాప్టో నాయకురాలు చెన్నుపాటి మంజుల హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగానే ఈ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయుల 18 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రధానంగా 12వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ను తక్షణమే ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని, టెట్‌ను ఆన్‌లైన్ కాకుండా ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించి కనీస ఉత్తీర్ణత మార్కులు నిర్ణయించాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, 2025 బదిలీలలో రిలీవర్ లేక రిలీవ్ కాలేని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలని, మెడికల్ బిల్లుల సమస్యలను పరిష్కరించాలని, జిల్లా గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నియామకంలో సీనియారిటీకి ప్రాధాన్యం ఇవ్వాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలను పరిష్కరించాలని, ఎంటీఎస్ టీచర్ల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని, జీవో నెం. 342 ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు అవసరమైన సవరణలు



చేయాలని, ఎంఈఓల బదిలీలు చేపట్టాలని, ప్రతి ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని, కేజీబీవీ, మోడల్, గురుకుల, ఎయిడెడ్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని, సాధారణ బదిలీలతో పాటు అంతర్ జిల్లా బదిలీలు కూడా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనకు మద్దతుగా ప్రకాశం జిల్లా జేఏసీ చైర్మన్ సీహెచ్ శరత్‌బాబు, పెన్షనర్స్ నాయకులు సుబ్బారావు, జీవీ శేషయ్య, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు రమేష్ పాల్గొని ఫ్యాప్టో ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా నాయకులు కే ఎర్రయ్య, ఎస్ఎండి రఫీ, ఎస్కే అబ్దుల్ హై, బి శేషారావు, కే దేవసహాయం, వెంకట్రావు, వై సీనయ్య, దార్ల జయరావు, అన్వర్ భాష, రాష్ట్ర నాయకులు ఎస్ రవి, బి వెంగళరెడ్డి, డి శ్రీనివాసులు, కే మోహన్‌రావు, పీవీ సుబ్బారావు, వేమ శేషు, జిల్లా నాయకులు కిలారి వెంకటేశ్వర్లు, గవిని శివశంకర్, చేతల వెంకటేశ్వర్లు, ఖాదర్, మహిళా నాయకులు ఉమామహేశ్వరి, తిరుమలమ్మ, మార్కాపురం జిల్లా నాయకులు టీకేఎస్ ప్రసాద్, పరదేశి నాయక్, ఎస్కె నాయబ్ రసూల్, ఆర్ సంజయ్ కుమార్, ఆంటోనీ, తదితరులు పాల్గొన్నారు.







## కాపు ఉద్యమకారుడు మాజీ మంత్రి ముద్రగడ మృతిపై ఆకుపాటి సంతాపం



(షణ్ముఖ వెలుగు, పామూరు, జూలై 14)
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకే కాకుండా యావత్ రాష్ట్రం తన వైపు తిప్పుకునేలా అనేకసార్లు ఉద్యమాలు చేసిన ఉద్యమ నాయకుడు ఎంతోమందికి ఉద్యోగ ఉపాధి కల్పించిన మహోన్నత వ్యక్తి మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు ముద్రగడ పద్మనాభం మృతి యావత్ రాష్ట్రానికే తీరనిలోటని పలువురు రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు. ఏ పని తలపెట్టిన తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు ముద్రగడ పద్మనాభం అని తను అనుకున్నదే న్యాయమని దాని కోసం ఎంత దూరమైనా ఎంత చాగానికి అయిన తెగించి ముందుకెళ్లే సత్తా ఉన్న నాయకుడు రాష్ట్రంలో కాపుల్లో ముఖ్యమంత్రి హోదా చేసే అర్హత ఆయనకు ఉండేది ఏది ఏమైనా ముద్రగడ మరణం రాష్ట్ర రాష్ట్రానికి కాపు జాతికి తీరనిలోటని ఆకుపాటి వెంకటేష్ ముద్రగడ అభిమానులు రాజకీయ నాయకులు పలువురు అభిప్రాయపడ్డారు.

## క్విస్ ఎన్‌సీసీ క్యాడెట్లు 13 మందికి "బి" సర్టిఫికెట్ల అందజేత



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 14)
ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 13 మంది ఎన్ సీసీ క్యాడెట్లు బీ సర్టిఫికెట్ లో ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 13 మంది క్యాడెట్లకు ప్రశంసపత్రాలు అందజేశారు. 34 ఆంధ్రా బెటాలియన్ ఎన్ సీసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ పరీక్షల్లో భాగంగా నిర్వహించిన డ్రిల్, రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు అందిచినట్లు బెటాలియన్ సభ్యులు తెలియజేశారు. ఈ సర్టిఫికెట్లు అగ్నివీర్, ఆర్మీ సెలక్షన్స్ కి ఎంతగానో ఉపయోగపడతాయని, క్యాడెట్లకు ప్రత్యేక పాయింట్లు కలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ సీసీ క్యాడెట్లకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణ, దేశసేవ అలవాటు చేసుకోవడంలో ఎన్ సీసీ ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్యమెహర్, సిబ్బంది, 34 ఆంధ్రా బెటాలియన్ ఎన్‌సీసీకి చెందిన పర్మినెంట్ ఇన్ స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఎంఆర్ కిట్ల పంపిణీ




(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 14)
ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, విద్యాభ్యాసంలో అవసరమైన ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ , స్కూల్ అసిస్టెంట్ నూర్జహాన్ బేగం, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఎంఆర్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అందజేస్తున్న ఎంఆర్ కిట్లు వారి విద్యాభ్యాసాన్ని సులభతరం చేయడంతో పాటు మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఉపాధ్యాయురాలు నూర్జహాన్ బేగం మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలోనూ దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ఉపాధ్యాయుల బాధ్యతని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు అవసరమైన విద్యా పరికరాలు అందించడం ద్వారా అభ్యాసంలో ఆసక్తి పెరిగి, స్వయం సమర్థతతో ముందుకు సాగే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రేమ, ప్రోత్సాహం, ఓర్పుతో కూడిన సహకారం అందించినప్పుడే వారు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని చెప్పారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తూ, వారి భవితకు బాటలు వేసి, నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయురాలు నూర్జహాన్ బేగం సేవలు అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కన్వర్జెన్స్ శిక్షణ కార్యక్రమం విజయవంతం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూలై 14)



మార్కాపురంలో జిల్లా స్థాయి నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కన్వర్జెన్స్ శిక్షణ కార్యక్రమం ప్రభుత్వ శాఖలు, విద్యాశాఖ అధికారులు, అమలు భాగస్వామ్య సంస్థల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ బాల చెన్నయ్య, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సువార్త, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల, జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు, డ్వామా అధికారులు, ఏపీసీఎన్ఎఫ్ ప్రతినిధులు, కేజీబీవీలు, రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మాస్టర్ ట్రైనర్లు, ప్లాంటేషన్ మేనేజర్లు, సూపర్వైజర్లు, అలాగే ఫారెస్ట్ బై హార్ట్‌ఫుల్‌నెస్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మౌనిక, క్లస్టర్ కోఆర్డినేటర్‌లు శ్రీయ, పార్థసారథి, తస్లీమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ సువార్త అనంత ఆరణ్య మొక్కల పెంపకం, కంపోస్ట్ గుంతలు, వాటర్ రీచార్జ్ పిట్స్ ఏర్పాటుపై వివరించి, అర్హత కలిగిన విద్యాసంస్థలకు అవసరమైన అంచనాలను సిద్ధం చేయాలని డ్వామా అధికారులను ఆదేశించారు. నెట్ జీరో లక్ష్య సాధనలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ నెట్ జీరో హెల్తీ క్యాంపస్ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫారెస్ట్ బై హార్ట్‌ఫుల్‌నెస్ బృందం నెట్ జీరో హెల్తీ క్యాంపస్ యొక్క నాలుగు ప్రధాన అంశాలైన నెట్ జీరో కార్బన్, నెట్ జీరో ఎనర్జీ, నెట్ జీరో వ్యర్థాలు, గ్రీన్ వాటర్, ఘన వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కల్పించింది. సమావేశంలో మార్కాపురం డివిజన్ పరిధిలోని 45 విద్యాసంస్థల్లో తొలి దశలో 10 పాఠశాలలను నెట్ జీరో హెల్తీ క్యాంపస్ నమూనా పాఠశాలలుగా ఎంపిక చేశారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆగస్టు 15 నాటికి మరిన్ని విద్యాసంస్థలను ఈ కార్యక్రమంలో భాగం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఫీల్డ్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమం ముగింపులో ఫారెస్ట్ బై హార్ట్‌ఫుల్‌నెస్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మౌనిక సమావేశ సారాంశాన్ని వివరించి, శాఖల సమన్వయంతో ప్రతి విద్యాసంస్థను హరిత, ఆరోగ్యకరమైన, సుస్థిర నెట్ జీరో క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**పులివెందుల నివాసంలో ఘనంగా ప్రజా దర్బార్**
**వినతులు స్వీకరించి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కడప ఎంపీ**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 14)
ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని తన నివాస ప్రాంగణంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను వినతి పత్రాల రూపంలో ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓపికగా విన్న వైయస్ అవినాష్ రెడ్డి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలపై తక్షణమే స్పందించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అర్జీలను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఎంపీ చొరవ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.





## ప్రయాణికుల భద్రతే లక్ష్యం కనిగిరి డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 14)
ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కనిగిరి ఆర్టీసీ డిపోలో మంగళవారం డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా డ్రైవర్లకు నైపుణ్యాభివృద్ధి, ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు ప్రమాదాల నివారణ, సురక్షిత డ్రైవింగ్ విధానాలు, అలాగే ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే అంశాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాణ భద్రత ప్రతి డ్రైవర్ ప్రధాన బాధ్యతని ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) బిటి ప్రసాద్ మాట్లాడుతూ వాహనాల సాంకేతిక పరిస్థితిపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టడంతో పాటు సురక్షిత డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, శిక్షకులు, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే పై పర్యటించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 14)

నగర పరిధిలో నేషనల్ హైవే వెంట ఉన్న సమస్యలను తెలుసుకొనేందుకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అధికారులతో కలిసి పర్యటించారు. జాతీయ రహదారి వెడల్పు చేసే కార్యక్రమంలో భాగంగా ఏడు గుండ్లపాడు వద్ద సైడ్ కాలవల సమస్యలు, మంచినీటి సమస్య, తలెత్తుందని దాన్ని పరిష్కారం చేసేందుకు నేషనల్ హైవే అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. సర్వీస్ రోడ్డు ను ఆనుకొని సైడ్ కాలువలు నిర్మాణం చేస్తామని అధికారులు తెలపగా అలా చేస్తే శాశ్వత పరిష్కారం కాదని అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అదనపు నిధులను తీసుకొచ్చి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపిద్దామని అధికారులకు సూచించారు. కిమ్స్ హాస్పిటల్ నుండి కల్వరి టెంపుల్ కి వెళ్లే మార్గము, కేశవరాజు కుంట నుండి కిమ్స్ ఆస్పత్రికి వెళ్లే మార్గము గుంతల మయంగా ఉందని, దానిని తారు రోడ్డు వేయించాలని అధికారులను కోరారు. వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, నగర అధ్యక్షులు బండారు మదన్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.

# రాజుపాలెం, కొల్లూరుపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి డి విజయకుమార్





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూలై 14)

మండల పరిధిలోని కె రాజుపాలెం, కొల్లూరుపాడు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్ మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంట వేసిన ప్రతి రైతు యూరియా, గురించి తమ పొలం వివరాలు ఏపిఏఐఎంఎస్ యాప్‌లో ఆర్ఎస్‌కె సిబ్బందితో నమోదు చేయించు కోవాలన్నారు. అలాగే పంటల భీమాకు సంబంధించి మన జిల్లాకు వరి, కంది సజ్జ, ఎండు మిరప, మినుములు, నువ్వులు, ప్రత్తి పంటల నమోదుకు అవకాశం ఇవ్వడం జరిగింది. వరి పంట నమోదుకు ఆగష్టు 15 వరకు మిగతా పంటలకు జూలై 31 వరకు గడువు కలదు. కావున ఇన్సూరెన్స్ చేయదలసిన రైతులు గడువు లోపల మీ సేవా కేంద్రాలలో నమోదు పూర్తి చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విఏఏ సాజిద్, కందుకూరు ఏఎంసి అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పొదిలి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కాపురం జిల్లా ఓఎస్‌డీ నవజ్యోతి మిశ్రా

### పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి
### నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
### పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూలై 14)

పొదిలి పోలీస్ స్టేషన్‌ను ఓఎస్‌డీ నవజ్యోతి మిశ్రా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయన రికార్డులను, లాకప్ రూములను, పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నవజ్యోతి మిశ్రా మాట్లాడుతూ స్టేషన్‌లో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రౌడీషీట్లు, ఆస్తి వివాదాలు, ఇతర క్రిమినల్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం



చేశారు. పొదిలి పరిధిలో నేరాల నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల పై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులు ప్రధానంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని తెలిపారు. స్పందించిన ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య పై సిఐ, ఎస్ఐలతో చర్చించి సమస్యకు పరిష్కారం చూస్తామన్నారు. తాను నూతనంగా బాధ్యతలు చేపట్టానని త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎం రాజేష్ కుమార్, ఎస్ఐ సూరెడ్డి రాజేష్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# కడప జిల్లాకు చేరిన మంత్రి నారా లోకేష్
## ఘనస్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జూలై 14)

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్, ఎస్పీ నచ్చికేత్









విశ్వనాథన్ ఆయనకు ఘనస్వాగతం పలికారు. పార్టీ శ్రేణుల నుంచి టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు వరదరాజులురెడ్డి, మాధవిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరసింహారెడ్డితో పాటు భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి మంత్రికి పూలమాలలతో స్వాగతం పలికారు. విమానాశ్రయం వద్ద కార్యకర్తల నుంచి మంత్రి లోకేష్ అర్జీలను స్వీకరించి, వారితో ఆత్మీయంగా ముచ్చటించి గ్రూప్ ఫోటోలు దిగారు. మంగళవారం రాత్రికి జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని కరమలవారిపల్లి వద్ద మంత్రి బస చేయనున్నారు. బుధవారం చిన్నకొమెర్ల వద్ద దాల్మియా సిమెంట్ ప్లాంట్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, ముఖ్య నేతలతో నిర్వహించనున్న సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొననున్నారు.

# జీవో నెం.396ను ఉపసంహరించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూలై 14)

రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీవో నెం. 396ను వెంటనే ఉపసంహరించుకోవాలని సీనియర్ డాక్యుమెంట్ రైటర్లు శ్రీహరి, నరసింహారావు, రఫీ తదితరులు కోరారు. మంగళవారం కనిగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆడిట్ లో భాగంగా కనిగిరికి విచ్చేసిన జిల్లా రిజిస్టర్ బాలాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీహరి, నరసింహారావు, రఫీ మాట్లాడుతూ ప్రైవేటీకరణ విధివిధానాలను మేము వ్యతిరేకిస్తున్నామని, చట్టబద్ధతలేని ప్రైవేటు సంస్థల పరం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా దారుణమని వారు ఆరోపించారు. ఇలాంటి మార్పుల వలన అవకతకలు జరిగి ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందని, ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి జీవో నెం. 396ను ఉపసంహరించుకోవాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా దస్తావేజులేఖరులు, వారిని నమ్ముకుని కంప్యూటర్ ఆపరేటర్లు, గుమస్తాల జీవనభృతి కోల్పోతారని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీవో నెం.396ను రద్దు చేయాలని వారు కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో దస్తావేజు లేఖరులు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని దస్తావేజులేఖరి చక్కా బసవేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో దస్తావేజులేఖరులు శ్రీనివాసులరెడ్డి, శశి, వెలుగొండయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ మల్లికార్జున హెచ్చరిక
## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠినచర్యలు







(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 14)

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం సర్కిల్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవను అరికట్టేందుకు కంభం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కంభం సీఐ మల్లికార్జున, ఎస్ఐ శివకృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి కంభం పట్టణ శివారు ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవ జరుగుతున్న ప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బహిరంగ మద్యం సేవకు వినియోగిస్తున్న ప్రాంతాల్లో పేరుకుపోయిన ఖాళీ మద్యం సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేయించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమని, ప్రజలకు అసౌకర్యం కలిగించే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీఐ మల్లికార్జున హెచ్చరించారు. ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవకు దూరంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతను కాపాడడంలో పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జూలై 21 నుండి శ్రీగిరిలో అభయాంజనేయ స్వామివారి ఆగమన ఆరాధనోత్సవాలు

### శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 14)



శ్రీగిరి క్షేత్ర పాలకుడు అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలు జూలై 21 వ తేదీ మంగళ వారం నుండి 23 వ తేదీ గురు వారం వరకు శాస్త్రోక్తంగా జరుగుతాయని ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. 21వ తేదీ మంగళవారం ఉదయం అభయాంజనేయ స్వామి వారికి అభిషేకం, భక్తులచే 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ జరుగుతాయి. సాయంత్రం అభయాంజనేయ స్వామి వారికి అర్చన, 6.30 గంటలకు ఊంజల సేవ, శ్రీగిరి దేవస్థానం ఆస్థాన సంగీత విద్వాంసులు వివిఎస్ వినోద్ కుమార్‌చే గాత్ర కచేరీ జరుగుతాయి. 22వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు హనుమత్ యాగం, పూర్ణాహుతి, సాయంత్రం 6.30 గంటలకు భక్తులచే విష్ణు సహస్ర నామ పారాయణ జరుగుతాయి. 23వ తేదీ గురువారం ఉదయం 6 గంటలకు ములుకుట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి చే మహా మహిమాన్వితమైన సుందరకాండ పారాయణ జరుగుతుంది. అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా నిర్వహించే అర్చన, తిరుమంజనం, హనుమత్ హోమ కార్యక్రమాలలో పాల్గొన దలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు కోరారు.

# కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పరిశీలక బృందం

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 14)**

మండలంలోని కలుజువ్వలపాడు గ్రామ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలను స్టేట్, ఇన్స్పెక్టింగ్, ఆఫీసర్స్, డైట్ కళాశాల మైనంపాడు సీనియర్ లెక్చరర్ సర్దార్ పాపారాయుడు, మండల విద్యాశాఖాధికారి 2 టి శ్రీనివాసులు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రప్రభుత్వం ద్వారా “ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా” పియంశ్రీ కార్యక్రమం క్రింద మండలంలో విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలు పొందుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలకపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలో అమలు జరుగుతున్న విద్యా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల భోజన నిమిత్తం నిర్వహిస్తున్న వంటగదిని, గార్డెన్ నిర్వహణ, క్రీడల నిర్వహణ, సైన్స్, ప్రయోగశాల, గ్రంథాలయ నిర్వహణ, మధ్యాహ్న భోజనం మెనూ అమలు తీరు, ఒకేషనల్, విద్య నిర్వహణ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి సుదర్శన బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటరాక్టివ్, ప్యానల్, బోర్డులు వినియోగం పై, ఈ లెర్నింగ్ ద్వారా అభ్యసనను, బోధనోపకరణాల ఉపయోగాన్ని పరిశీలించి పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయ బృందం కృషిని సందర్శన బృందం అభినందించారు. మండల విద్యాశాఖాధికారి 2 టి శ్రీనివాసులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అమలు జరుగుతున్న మిషన్ మార్చి 2027 స్టడీ



అవర్స్ పై అవగాహన కల్పించారు. పదవి తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాల పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ క్షుణ్ణంగా రాష్ట్ర సందర్శనబృందానికివివరించడం జరిగింది. అంతేకాకపరిశీలకబృందం పాఠశాల రికార్డులను పరిశీలించి పాఠశాలలో నూతన విద్యా విధానం 2020 అమలు తీరును పరిశీలించి ప్రశంసిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన చిలకపాటి సత్యనారాయణ యొక్క క్రమశిక్షణను, పట్టుదలను, పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థుల, విద్యాభివృద్ధి కొరకు అంకిత భావంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న ఆయనను రాష్ట్ర సందర్శన బృందం హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ ఇదే తరహాలో అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యాభివృద్ధి కొరకు కృషిచేయాలని, ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకోవాలని ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం







# రైల్వే గేట్ సమస్య పరిష్కారం కోసం అండర్ పాస్ నిర్మాణ బ్రిడ్జి ఏర్పాటు ఎమ్మెల్యే దామచర్ల







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 14)**

ఒంగోలు మండలం కరవది గ్రామ ప్రజలకు సంబంధించి రైల్వే గేట్ సమస్య ఉందని ఆ సమస్య పరిష్కారం కోసం అండర్ పాస్ నిర్మాణ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. కరవది గ్రామ రైల్వే అండర్ పాస్ పనులు సమస్య ను దృష్టిలో పెట్టుకొని రైల్వే అధికారులు పంచాయతీరాజ్, రెవిన్యూ, విద్యుత్‌శాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. రైల్వే అండర్ పాస్ ఎస్సీ కాలనీ వెళ్ళేందుకు ఎన్నో సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్నారని , దానికి రైల్వే శాఖ మూడున్నర అడుగులు ఎత్తుతో నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపారని పెద్ద పెద్ద లారీలు వెళ్లాలంటే ఇబ్బందుగా ఉందని తన దృష్టికి వచ్చిందని అందుకోసం నాలుగున్నర మీటర్ల ఎత్తుతో నిర్మాణ పనులు చేపట్టాలని, అలాగే ఎస్సీ కాలనీలోని ప్రజలందరూ రాకపోకలు నిర్వహించేందుకు తాత్కాలిక మరమ్మత్తు రోడ్డును నిర్మాణం చేపట్టి సమస్య పరిష్కరిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కరవది రైల్వే మెయిన్ గేటు ఫ్లైఓవర్ బ్రిడ్జికి ప్రతిపాదనలు చేశారని పనులు పూర్తి అయ్యేసరికి రెండు సంవత్సరాలు పడుతుందని అన్నారు. ఈ సమస్య పరిష్కారం అయితే గ్రామాల ప్రజలు కూడా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. గ్రామంలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని కూడా పరీక్షిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పోలవరపు వెంకటరామయ్య, నగర అధ్యక్షులు బండారు మదన్, రెవిన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ మంత్రి, సీఎస్, సీసీఎల్ఏతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

## ఇనాం ఎస్టేట్ భూముల సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే వలపర్ల, జంగమేశ్వరపురం, ఏదుబాడు, అగ్రహారం గ్రామాల రైతుల సమస్య పై చర్చ

## 16న సచివాలయంలో రైతులతో ముఖాముఖి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూలై 14)**

ఇనాం ఎస్టేట్ భూములకు సంబంధించిన సమస్యలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రెవెన్యూ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సాయి ప్రసాద్, సీసీఎల్ఏలతో సచివాలయంలో సమావేశమయ్యారు. వలపర్ల, జంగమేశ్వరపురం, ఏదుబాడు, అగ్రహారం గ్రామాల్లో దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న ఇనాం ఎస్టేట్ భూముల సమస్యపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. ఈ నాలుగు గ్రామాల్లో ఇనాం ఎస్టేట్ భూములకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమాలోచనలు జరిపారు. రైతుల భూ హక్కులకు సంబంధించిన ఈ వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.

**16న రైతులతో ముఖాముఖి....**

ఈ సమస్య పై బాధిత రైతులతో నేరుగా చర్చించేందుకు ఈ నెల 16న సచివాలయంలో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. వలపర్ల, జంగమేశ్వరపురం, ఏదుబాడు, అగ్రహారం గ్రామాలకు చెందిన రైతులు ముఖాముఖిలో పాల్గొని సమస్యలను నేరుగా అధికారులకు వివరించేలా ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవ చూపారు. ఈ భేటీ ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# స్వచ్ఛ రథం నిర్వహణలో నూజెండ్ల మండలం ప్రథమ స్థానం



**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 14)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘స్వచ్ఛ రథం’ (ప్లాస్టిక్ , పనికిరాని వ్యర్థాల సేకరణ) కార్యక్రమాన్ని నిర్వహించడంలో పల్నాడు జిల్లాలో నూజెండ్ల మండలం ప్రథమ స్థానంలో ఉన్నది. స్వచ్ఛ రథం నిర్వాహకుడు చింతపల్లి సురేష్‌ని పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ అబినందించి ప్రశంశా పత్రం అందజేశారు. అవార్డు పొందిన చింతపల్లి సురేష్‌కి మండల పరిషత్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయం సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి సింగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలకు స్వచ్ఛ రథం వచ్చినప్పుడు ఇంటిలోని పనికిరాని ప్లాస్టిక్ లేదా పాత వస్తువులను ఈ రథానికి ఇస్తే, వాటి విలువకు సమానంగా నిత్యావసర వస్తువులు లేదా ఇతర నిత్యావసరాలు అందచేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు జన్మదిన వేడుకలు

## నూజెండ్లలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

## బొల్లాపల్లి, వినుకొండ, నూజెండ్లలో ఉచిత కంటి వైద్య శిబిరాలు







**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, జులై 14)**

ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు జన్మదిన వేడుకలు వినుకొండలో ఘనంగా జరిగాయి. శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జిల్లా అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూజెండ్ల ఎంపీడీవో కార్యాలయం వద్ద, బొల్లాపల్లి వెలుగు ఆఫీస్ పక్కన, వినుకొండ టౌను టిడిపి కార్యాలయంలో ఉచిత కంటి శుక్లము వైద్య శిబిరాలు నిర్వహించారు. జీవి ఆంజనేయులు పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలు పలుచోట్ల దేవాలయాల్లో కార్యకర్తలు నాయకుల అభిమానులు శ్రేయోభిలాషులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేక చోట్ల అన్నదానం, అల్పాహార పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. నూజెండ్లలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, జిడిసిసిబి చైర్మన్ మక్కన మల్లికార్జునరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవి ఆంజనేయులు ప్రజా సేవకుడు అని కొనియాడారు. గత 25 సంవత్సరాలుగా రాజకీయాలకతీతంగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు సేవలందిస్తున్న గొప్ప మనసున్న వ్యక్తి జీవీ ఆంజనేయులు అని అన్నారు. వినుకొండ నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల నుండి వచ్చిన వృద్ధులకు కంటి శుక్లముల పరీక్షలు నిర్వహించి, శంకర కంటి నేత్రాలయంలో ఆపరేషన్లు చేయించి అవతాతలకు కంటిచూపు ఇస్తూ నేత్ర ప్రదాతగా నిలిచిన మానవతావాది జీవీ ఆంజనేయులు అని కొనియాడారు. నియోజకవర్గంలో వేలాదిమంది పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, అగ్ని ప్రమాద బాధితులకు వంట సామాగ్రి ఆర్థిక సహాయాన్ని అందించడం, ఆపదలో ఉన్న వాళ్లను ఆదుకుంటూ జన్మభూమి రుణం తీర్చుకుంటున్న వ్యక్తి జీవీ ఆంజనేయులు ఈ ప్రాంతం వాసి కావడం నియోజకవర్గం ప్రజల అదృష్టం అని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రజాసేవకుడిగా గుర్తించి ఎవరికీ ఇవ్వని గౌరవాన్ని ఇస్తూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజా ఆదరణను చాటుకున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో కాకుండా, గెలుపు ఓటములకు సంబంధం లేకుండా, కులమతాలకు రాజకీయాలకు అతీతంగా 25 ఏళ్లగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవి ఆంజనేయులు ఇస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఇలాంటి ఉత్తమ సేవలను కూడా కొందరు వ్యక్తులు రాజకీయ స్వార్థంతో విమర్శించడం తగదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తుందని, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, మరోవైపు సమర్థవంతంగా అభివృద్ధి పనులు సమర్థవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# పిల్లలను విధిగా బడులకు పంపించాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 14)**

సంచార జాతుల వారు వారి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలను విధిగా బడులకు పంపించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సంచార జాతులు వారిని కోరారు. మంగళవారం కలెక్టరేట్ లేని సమావేశం మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంచార జాతులు అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంసార జాతుల వారు వారి పిల్లలను ఏ బడిలోనైనా చేర్పించుటకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని. సంచార జాతులు వారి పలు అంశాలు సాధన విషయమై అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిటీ ఏర్పాటు చేసి నివేదికను పొందడం జరుగుతుందన్నారు. వారికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, బర్త్ సర్టిఫికెట్లు ,హెల్త్ కార్డులు, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లు వంటివి విధిగా ఉండాలని అన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా అన్ని చర్యలు తీసుకోవడశీ జరుగుతుందన్నారు. పీ4 విధానం ద్వారా ఇంటి వసతి ఏర్పాటు చేసే విధంగా మరియు ఎన్జీవోల ద్వారా దించుటకు సరైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ



రోజు సంచార జాతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశం, పిల్లల చదువులు, సంచార జాతుల వారి జీవనోపాధి, ఏ ఏ పనులు చేస్తున్నారు అనేవి తెలుసుకొని వారికి ఏ విధంగా సహాయం చేయవచ్చు ఆలోచించడం కోసమని ఆయన అన్నారు. సంచార జాతుల వారు పురాణ కాలం నుండి ఉన్నారని వారికి చరిత్ర చాలా ఉన్నదని ఉదాహరణకు జంగం, దాసరి, పాముల వంటివి ఉన్నాయన్నారు. సంచార జాతులు వారు అధైర్య పడకుండా తల ఎత్తుకొని తిరగాలని ఆయన సూచించారు. సంచారజా తులైన, జంగం, మొండి బండ, పాముల, బుడబుక్కల తదితర కులాల నుండి మౌనిక, లలితమ్మ, వెంకటమ్మ, శ్రీనివాసరావు, లక్ష్మ, చిన్నమ్మ తదితరులు తమ తమ సమస్యలను విన్నవించారు. సంఘ నాయకులు చెంచయ్య మాట్లాడుతూ బ్యాంకు రుణాలు బ్యాంకులో లింకేజ్ లేకుండా ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, బీసీ వెల్ఫేర్ అధికారి నిర్మల జ్యోతి, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు పొగడ్తలచిన్న చెంచయ్య, జంగమ సంఘం అధ్యక్షులు ముసునూరి కోటేశ్వరరావు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య, సంచార జాతుల జిల్లా సంఘం అధ్యక్షుడు పొగడ్తల వెంకటేశ్వర్లు, యువజన అధ్యక్షుడు చిన్నకత్తుల రాజేష్, పాముల సంఘం అధ్యక్షుడు నాగులూరి దాయాది, కార్యదర్శి నాగులూరి సామ్యూల్, పలు సంచార జాతుల వారు పాల్గొన్నారు.







# మేదరమెట్లలో పీడీసీసీ బ్యాంకు డిపాజిట్ మేళా



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, జులై 14)**

మేదరమెట్లలో మంగళవారం అద్దంకి ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (పీడీసీసీ బ్యాంకు) ఆధ్వర్యంలో డిపాజిట్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ విజయకృష్ణ మాట్లాడుతూ బ్యాంకులో డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీతో పాటు రూ.5 లక్షల వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ముద్ర, గోల్డ్, కార్, హోమ్, వ్యవసాయ రుణాలను సులభమైన ప్రక్రియతో మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏజీఎం శైలజ, ఫీల్డ్ ఆఫీసర్ పాలపర్తి శరత్, మాజీ ఉపసర్పంచ్ దుర్గారావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పోట్ల వెంకటేశ్వర్లు సేవలు చిరస్మరణీయం

## ఘనంగా 5వ వర్ధంతి





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జులై 14)**

మండలంలోని ఐటీ వరం గ్రామంలో స్వర్గీయ శ్రీ పోట్ల వెంకటేశ్వర్లు 5వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి



నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టీడీపీ పార్టీ కన్వీనర్ పోట్ల గోవిందు, ఐటీ వరం ఎంపీటీసీ పోట్ల పద్మావతి, సూరాబత్తుని మిల్లు వెంకటేశ్వర్లు, మాగులూరి శ్యామేలు, గద్దె మల్లయ్య, నల్లపాటి ఏడుకొండలు (మందులకొట్టు), మాదినీడి బ్రహ్మయ్య, సిద్ధన్నపాలెం సుబ్బారావు, నూగతోటి శ్రీరాములు, సూరాబత్తుని రాముడు, కర్లకుంట వెంకటేశ్వర్లు, సూరాబత్తుని సుబ్బారాయుడు, గద్దె కోటేశ్వరావు, పాచిగోర్ల శ్యామ్‌తో పాటు ఐటీవరం టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వర్గీయ పోట్ల వెంకటేశ్వర్లు గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. వారి సేవాభావం, మంచి వ్యక్తిత్వం గ్రామ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం ఆయనకు రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.

# వియత్నాం బోటు ప్రమాదంలో కడప వ్యాపారవేత్త ముడియం శ్రీధర్ దుర్మరణం

## అశ్రునయనాల మధ్య ఘన నివాళులు









**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 14)**

వియత్నాం దేశంలో జరిగిన ఘోర బోటు ప్రమాదంలో కడప నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముడియం శ్రీధర్ (ఓంశాంతి నగర్ నివాసి) అకాల మరణం చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కడప నగరంలో ఎంతో పేరుగాంచిన 'నక్షత్రం మొబైల్స్' అధినేతగా, లావా సెల్‌ఫోన్ డిస్ట్రిబ్యూటర్‌గా వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేసిన శ్రీధర్ మృతివార్త వినగానే కడప ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనైంది. విదేశం నుండి ఆయన భౌతికకాయం కడపలోని ఓంశాంతి నగర్ నివాసానికి చేరుకోగానే కుటుంబ సభ్యుల, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఈ సమాచారం అందుకున్న వెంటనే కడప జిల్లాకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు భారీ సంఖ్యలో తరలివచ్చి శ్రీధర్ భౌతిక దేహాన్ని సందర్శించి అశ్రునయనాల మధ్య ఘనంగా నివాళులర్పించారు.

### కడప కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ పరామర్శ

కడప జిల్లా కలెక్టర్ చెరుకూరు శ్రీధర్ స్వయంగా ముడియం శ్రీధర్ నివాసానికి విచ్చేశారు. భౌతికకాయం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించిన అనంతరం, తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువ వ్యాపారవేత్త ఇలా విదేశీ గడ్డపై ప్రమాదానికి గురై మరణించడం అత్యంత బాధాకరమని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవీరెడ్డి, టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి సంతాపం

కడప శాసనసభ్యురాలు రెడ్డప్పగారి మాధవీరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిలు శ్రీధర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలో మృదుస్వభావిగా, వ్యాపారవేత్తగా అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండే శ్రీధర్ మరణం పూడ్చలేని లోటన్నారు. శ్రీధర్ ఆత్మకు సద్గతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ మహా విపత్తును తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

### మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా నివాళులు

రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీధర్ కుటుంబ సభ్యులను కౌగిలించుకుని ఓదారుస్తూ తన సానుభూతిని తెలియజేశారు. వ్యాపారవేత్తగా ఎంతో ఎత్తుకు ఎదుగుతూ, పదిమందికి ఉపాధి కల్పించిన శ్రీధర్ అకాల మృతి చెందడం కడప వ్యాపార రంగానికి తీరని నష్టమని ఆయన పేర్కొన్నారు.

### కదలిలా తరలివచ్చిన వ్యాపార, సామాజిక వర్గాలు

నగరంలోని వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు, మొబైల్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రముఖులు ముడియం శ్రీధర్ భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నక్షత్రం మొబైల్స్ ద్వారా కస్టమర్ల మనసులు గెలుచుకున్న శ్రీధర్ ఎప్పుడూ నవ్వుతూ పలకరించేవాడని, ఆయన ఇక లేరనే నిజాన్ని నమ్మలేకపోతున్నామని సహచర వ్యాపారులు కన్నీటిపర్యంతమయ్యారు. ఓంశాంతి నగర్ పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

# కుంకలమర్రు ఆర్‌జేఎస్‌జెడ్‌పి హైస్కూల్‌కు దాతల చేయూత

**రూ.42 లక్షలతో కంప్యూటర్ గది, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు**

**17న ప్రారంభోత్సవం**

**దాతలకు ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు**



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూలై 14)**

పర్చూరు నియోజకవర్గంలోని కుంకలమర్రు ఆర్‌జేఎస్‌జెడ్‌పి హైస్కూల్ అభివృద్ధికి దాతల నుంచి విశేష సహకారం లభిస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. రావి సుధాకర్ -- రావి శ్రీకాంత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు దాతలు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ గడిపర్తి శ్రీనివాసరావు బి.ఇ. నేతృత్వంలో పాఠశాలలో రూ.42 లక్షల వ్యయంతో కంప్యూటర్ గది, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, స్మార్ట్ తరగతి గదులు, మౌలిక సదుపాయాల కల్పన చేపట్టడం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఆదర్శంగా నిలుస్తోందని ఆయన అన్నారు.

### 17న ప్రారంభోత్సవం

ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాన్ని జూలై 17వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు, ట్రస్ట్ ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య

ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించడం ద్వారా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దాతల సహకారం, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో కుంకలమర్రు హైస్కూల్ ఆదర్శ విద్యాలయంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు.

### అందరూ సహకరించాలి : ఎమ్మెల్యే ఏలూరి పిలుపు

ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. జూలై 17న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, దాతలకు, పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.